## వద్ది రాజశేఖర్ ను ఆహ్వానించిన బి.ఆర్ అంబేద్కర్ నిర్వహణ కమిటీ సభ్యులు



యాడికి, ఫిబ్రవరి 4 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ సమీపంలో ఈ నెల 6వ తేదీన నూతనంగా ఏర్పాటు చేస్తున్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి యాడికి మండల బిజెపి అధ్యక్షుడు వద్ది రాజశేఖర్‌ను యాడికి మండల అంబేద్కర్ విగ్రహ నిర్వహణ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ సమాజ సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం వంటి విలువలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో డాక్టర్ అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, అభిమానులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు

## కోనుప్పలపాడులో విద్యుత్ కేబుల్ చోరీ

యాడికి, ఫిబ్రవరి 4 (అనంత ప్రభ)

యాడికి మండలం కోనుప్పలపాడు గ్రామ పరిధిలో దొంగలు రెచ్చిపోయారు. మంగళవారం అర్ధరాత్రి సమయంలో వ్యవసాయ బోరుబావుల వద్ద అమర్చిన సుమారు 300 మీటర్ల విద్యుత్ కేబుల్ వైర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించడంతో సుంకర రఘు, నాయనూర్ రమేష్ మరియు పలువురు రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. బుధవారం ఉదయం పంటలకు నీరు పెట్టేందుకు వెళ్లిన రైతులు మోటార్లు పనిచేయకపోవడంతో పరిశీలించగా చోరీ విషయం వెలుగులోకి వచ్చింది. పంటలకు అత్యవసరంగా నీరు అవసరం కావడంతో బాధిత రైతులు రూ. 50 వేల వరకు ఖర్చు చేసి కొత్త కేబుల్ వైర్లు కొనుగోలు చేసి, బోర్లు పైకి తీసి మరమ్మత్తులు చేయడానికి దాదాపు మరొక 50 వేల రూపాయల దాకా ఖర్చు చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించుకున్నారు. ఇలాంటి ఘటనలు పదేపదే జరుగుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ, దొంగలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు

## ఒక ముద్ద తిండి ఒక మూల నీడ బరువైందా కొడుకా

యాడికి, ఫిబ్రవరి 4 (అనంత ప్రభ)

ఇటీవలి కాలంలో వృద్ధ తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయడం, ఒంటరిగా వదిలేయడం వంటి సంఘటనలు అక్కడక్కడ జరుగుతున్నాయి. అలాంటి హృదయ విచారక ఘటనకు అక్షర రూపమే ఈ వృద్ధ తల్లి మనోవేదన. జ్వరంతో బాధపడుతున్న వృద్ధ తల్లిని ఆసుపత్రికి తీసుకెళ్లి మందులు ఇప్పిస్తా అని చెప్పి కుమారుడు బయటకు తీసుకొచ్చి ఎక్కడో కూర్చోబెట్టి వెళ్లిపోయాడు. సాయంత్రం చీకటి కమ్ముకుంది. చుట్టూ ఏమీ కనిపించని పరిస్థితి. చలి, ఆకలి, బలహీనతతో శరీరం సహకరించని స్థితి. కాళ్లు చేతులు బిగుసుకుపోయి, కదలలేని పరిస్థితిలో ఆ తల్లి కుమారుడి కోసం ఎదురుచూస్తూ ఉండిపోయింది. నువ్వు కావాలని నన్ను వదిలేసి వెళ్లలేదులే, ఏదో పనిలో మరిచిపోయి ఉంటావు అంటూ తన మనసును తానే ఓదార్చుకుంటున్న తల్లి మాటల్లో బాధ స్పష్టంగా కనిపిస్తుంది. చిన్నప్పటి జ్ఞాపకాలు ఆమె మనసులో మెదులుతూనే ఉన్నాయి. చీకటికి భయపడి ఏడ్చిన రోజులూ, తినిపించేందుకు ఎన్నో కష్టాలు పడిన సందర్భాలూ, తల్లి ప్రేమను మరచిపోలేని ఆలోచనలు ఆమెను ఇంకా కదలకుండా చేశాయి. ఆకలి, చలి, చీమల కాట్ల మధ్య కూడా నా బిడ్డే కరెక్ట్ కావాలి,నా ఆలోచనలే తప్పు కావాలి అని కోరుకోవడం తల్లి ప్రేమ ఎంత అపారమో చెప్పకనే చెబుతుంది. జీవితమంతా బిడ్డకే అంకితం చేసిన తల్లి, చివరి రోజుల్లో కనీసం ఒక మూల, ఒక ముద్ద తిండి కూడా భారమైందా అన్న ప్రశ్న పాఠకుల మనసును కలిచివేస్తుంది. ఇటీవల వృద్ధులైన తల్లిదండ్రులను ఆసుపత్రులు, బస్టాండ్లు, ఆలయాల వద్ద వదిలేసే ఘటనలు పెరుగుతున్నాయి. అవతలివాడి ఆకలి తీర్చడం మానవత్వం అని నేర్పిన తల్లిదండ్రులే ఈరోజు నిర్లక్ష్యానికి గురవడం అత్యంత దురదృష్టకరం. ఈ వృద్ధ తల్లి వేదన ఒక్కరి కథ కాదు. ఇది నేటి సమాజంలో పెరుగుతున్న నిర్భాగ్య వృద్ధుల ప్రతిబింబం. తల్లిదండ్రులు భారమయ్యే వస్తువులు కాదు, మన జీవితానికి మూలస్తంభాలు అన్న సత్యాన్ని మళ్లీ గుర్తు చేసే ఘటన

## రాయలసీమ లిఫ్ట్ స్కీం పూర్తి చేయాలి




అనంతపురం, ఫిబ్రవరి 4 (అనంత ప్రభ)

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు నియోజకవర్గ సమన్వయకర్త మాజీ మంత్రివర్యులు డాక్టర్ సాకే శైలజనాథ్ గారి సూచనలతో..

రాయలసీమ ఎత్తిపోతల పథకం పై చంద్రబాబు నాయుడు మరియు రేవంత్ రెడ్డి ఇద్దరు కలిసి కుమ్మక్కై రాయలసీమ ఎత్తిపోతల పథకం ఆపి రాయలసీమ రైతులకు, ప్రజలకు సాగు, త్రాగు నీరు రాకుండా రాయలసీమకు చేస్తున్న అన్యాయానికి వ్యతిరేకంగా మరియు రాయలసీమ ఎత్తిపోతల పథకం సాధన కొరకు ఫిబ్రవరి 5వ తేదీన (గురువారం) ఉదయం 10:00 గం. లకు నంద్యాల జిల్లా, నందికొట్కూరు నియోజకవర్గం లోని పోతిరెడ్డి పాడు గ్రామం వద్ద భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయటం జరిగింది.

ఈ సమావేశంలో రాయలసీమ జిల్లాలకు సంబంధించిన నంద్యాల, కర్నూలు, కడప, శ్రీ సత్య సాయి, అనంతపురం, నెల్లూరు, ప్రకాశం, తిరుపతి, చిత్తూరు జిల్లాల పరిధిలో ఉన్న ఎంపీలకు, ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు, నియోజకవర్గ సమన్వయకర్తలు,మాజీ ఎమ్మెల్యేలు, పార్లమెంట్ సమన్వయకర్తలు, మేయర్ లు, జడ్పీ చైర్మన్లు, పార్లమెంట్ పరిశీలకులుక, రాష్ట్ర పార్టీ కార్యదర్శులు (పార్లమెంటు) పాల్గొంటారు.

కావున మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము

## ధర్మవరం నియోజకవర్గంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి రెండు రోజుల పర్యటన



ధర్మవరం, ఫిబ్రవరి 4 (అనంత ప్రభ)

ఫిబ్రవరి 06, 07 తేదీలలో ధర్మవరం నియోజకవర్గంలో విస్తృత పర్యటన నిర్వహించనున్న రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్. ఈ పర్యటనలో భాగంగా ఫిబ్రవరి 06 (శుక్రవారం) ఉదయం 10:30 గంటలకు ముదిగుబ్బ మండలంలోని గుంజేపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న 22–ూ ప్రొసీడింగ్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 3:00 గంటలకు బత్తలపల్లి మండల కేంద్రంలో విక్షిత్ భారత్ లక్ష్య సాధనలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న రోజ్‌గార్ మరియు అజీవికా మిషన్ గ్రామీణ పథకం (ఎదీ–+ =ూవీ +) పై నిర్వహిస్తున్న అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొంటారు. అదే రోజు సాయంత్రం 5:00 గంటలకు ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బీజేపీ మండల అధ్యక్షుల సమావేశంలో పాల్గొని పార్టీ కార్యకలాపాలపై సమీక్ష నిర్వహిస్తారు. అలాగే ఫిబ్రవరి 07 (శనివారం) ఉదయం 10:30 గంటలకు ధర్మవరం రూరల్ పరిధిలోని రావులచెరువులో పట్టాదార్ పాస్‌బుక్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 3:00 గంటలకు అనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాలలో నిర్వహిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకలలో పాల్గొంటారు. అదే రోజు సాయంత్రం 4:00 గంటలకు అనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాల ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన బడ్జెట్‌పై సమావేశంలో పాల్గొని ప్రసంగించనున్నారు.

## బెడిసి కొట్టిన టిడిపి కుయుక్తులు....
## రొళ్ల ఎంపీపీ పదవి గెలుచుకున్న వైఎస్ఆర్సిపి....




మడకశిర, ఫిబ్రవరి 4 (అనంత ప్రభ)

రాష్ట్రంలోని పలు స్థానిక సంస్థలకు జరిగిన ఉప ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి విజయం చాటింది. అధికార తెలుగుదేశం పార్టీ కూటమి వ్యక్తులు బెడిసి కొట్టాయి. బుధవారం జరిగిన ఉప ఎన్నికల్లో మడకశిర నియోజకవర్గం రొల్ల ఎంపీపీ స్థానాలను వైఎస్ఆర్సిపి కైవాసం చేసుకుంది. ఎంపీపీ పదవిని చేజిక్కించుకునేందుకు తానాకుటలు పన్నింది. తెలుగుదేశం పార్టీ కుయుక్తులను వైఎస్ఆర్సిపి తిప్పి కొట్టడంతో ఆ పదవి మరో మారు వైఎస్ఆర్సిపి కి సొంతమైంది. కూటమి అధికారంలోకి వచ్చాక అధికార బలంతో చట్టంలో ఉన్న ఆసరా చేసుకుని రొళ్ల ఎంపీపీగా ఉన్న విజయ రంగే గౌడ్ ను పదవి నుంచి తప్పించింది. దీంతో బుధవారం ఎన్నిక జరిగింది. వైఎస్ఆర్ సీపీకి చెందిన 11 మంది ఎంపీటీసీ సభ్యులు పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా ఎంపీడీవో కార్యాలయానికి చేరుకున్నారు. అంతా ఏకాభిప్రాయంతో ఉండటంతో టిడిపి తోక ముడిచింది. ఎంపీపీగా సుమ అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదించగా ఎంపీటీసీ లు బలపరిచారు. దీంతో సుమ ఎంపీపీ గా లింగరాజు, సౌమ్యను వైస్ ఎంపీపీలు గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి రామకృష్ణయ్య ప్రకటించారు. ఎంపీపీ సుమ మరియు వైస్ ఎంపీపీ లు లింగరాజు, సౌమ్య చేత ఎన్నికల అధికారి రామకృష్ణయ్య ప్రమాణం చేయించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం నుంచి వైయస్సార్ సర్కిల్ వరకు ర్యాలీగా బయలుదేరి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి మరియు దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహానికి పూలమాలు వేసి సంబరాలు చేసుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో మడకశిర నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలకప్ప, స్థానిక జెడ్పిటిసి సభ్యుడు అనంతరాజు, మండల అధ్యక్షులు నరసింహారెడ్డి,గుడిబండ జడ్పిటిసి సభ్యుడు భూతరాజు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు అశ్వత్ నారాయణ, మడకశిర మండలం నాయకులు మంజునాథ్, రాజశేఖర్ మరియు స్థానిక మండల నాయకులు ఎంపీటీసీలు, సర్పంచులు, అనుబంధ సంఘాల నాయకులు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అంబంటి రాంబాబు, జోగురమేష్ ల అరెస్టును తీవ్రంగా ఖండించిన
## వైసిపి యువజన అధ్యక్షులు కేశన్న



కూడేరు, ఫిబ్రవరి 4 (అనంత ప్రభ)

రాష్ట్రంలో తెదేపా ప్రభుత్వం కొలువుదీరిన నాటి నుండి కక్షపూరిత రాజకీయాలకు తెరలేపుతూ ప్రజలను భయ–భ్రాంతులకు గురి చేస్తున్నారని రాష్ట్రంలో వైసిపి మాజీ మంత్రులను, మాజీ ఎమ్మెల్యేలను, నాయకులను కార్యకర్తలను లక్ష్యం చేసుకుని వేధిస్తున్నారని మొన్నటికి మొన్న వైసిపి మాజీ ఎమ్మెల్యే విజయవాడ వల్లభనేని వంశీ , మిథున్ రెడ్డి అరెస్టులు మరవక ముందే నేడు మాజీ ఎమ్మెల్యేల అంబంటి రాంబాబు, ఇంటిపై ప్రత్యక్ష దాడులకు దిగి ఆస్తులను ధ్వంసం చేయడమే కాకుండా అరెస్టు చేయడంపై కూడేరు మండల వైసిపి అధ్యక్షులు (కన్వీనర్) ఇప్పేరు కేశన్న తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి మాజీ మంత్రులను, మాజీ ఎంపీలను, మాజీ ఎమ్మెల్యేలకు నాయకులకు ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక వైసీపీ నాయకులను టార్గెట్ (లక్ష్యం) చేసుకొని వరస అరెస్టులు లకు పాల్పడడం ఏంటని మండల వైసీపీ యువజన విభాగ అధ్యక్షుడు కేశన్న కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే అంబటి రాంబాబు, ఒక మాజీ మంత్రి జోగి రమేష్ పై ఇళ్లపై ప్రత్యక్ష దాడులకు పాల్పడడం విధ్వంసాలు సృష్టించడం చాలా బాధాకరమని రాష్ట్రంలో శాంతిభద్రతలు విఘాతం కలిగించేలా అలజడులు సృష్టించడం పై ఆయన మండిపడ్డారు. ఇటీవల తిరుపతి లడ్డు వ్యవహారంపై తెదేపా పరస్పర ఆరోపణలు దిగడం సిబిఐ సమగ్ర విచారణ చేపట్టి తిరుపతి లడ్డులో ఎలాంటి కల్తీ లేదని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఆ నివేదికను జీర్ణించుకోలేక వారు చేసినటువంటి అసత్య ఆరోపణలను కప్పిపుచ్చుకునేందుకు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని అందులో భాగంగానే నేడు అంబంటి రాంబాబు ను అరెస్టుచేశారని ఆయన మండిపడ్డారు. ఇలా వరుస అరెస్టులు చేసుకుంటూ వెళ్తే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదు–ర్కోవాల్సి ఉంటుందని, కూటమి ప్రభుత్వం పూర్తి గా ఉనికి ని కోల్పోయే ప్రమాదం కూడా లేకపోలేదని భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వ్యవహరించాలని కూడేరు మండల వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు కేసన్న ప్రభుత్వాన్ని ప్రశ్నించారు

## పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యం
## పెద్ద తుంబలం గ్రామంలో వైఎస్ఆర్సిపి విస్తృతస్థాయి సమావేశం



ఆదోని, ఫిబ్రవరి 4 (అనంత ప్రభ)

కర్నూలు జిల్లా పెద్ద తుంబలం గ్రామంలో పార్టీ ఆదేశాల మేరకు, ఆదోని నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి సూచనలతో ఈ రోజు వైఎస్ఆర్సిపి పార్టీ కార్యకర్తలు, నాయకులతో విస్తృతస్థాయి సమావేశం ఘనంగా నిర్వహించబడింది. గ్రామ స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ సమావేశం సాగింది.

ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ, రాబోయే 2029 ఎన్నికలను లక్ష్యంగా చేసుకుని పార్టీని విజయపథంలో నడిపించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని స్పష్టం చేశారు. పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే ప్రతి కార్యకర్తే వైఎస్ఆర్సిపి బలమని, అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రతి ముఖ్య కార్యకర్తకు, నాయకుడికి ప్రత్యేక గుర్తింపు కార్డులు (ఐడీ కార్డులు) జారీ చేయడంతో పాటు, వారికి తగిన గౌరవం, ప్రాధాన్యత కల్పించబడుతుందని నాయకులు తెలిపారు. వైఎస్ఆర్సిపి పార్టీ డబ్బు రాజకీయాలకు వ్యతిరేకంగా, సేవాభావం, మానవత్వం, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తుందని పేర్కొన్నారు.

ప్రజల మధ్యే ఉండి, వారి కష్టసుఖాలను పంచుకుంటూ, సమస్యలపై నిరంతరం పోరాడే నాయకులే పార్టీకి అవసరమని అన్నారు. పార్టీ సిద్ధాంతాలను కచ్చితంగా పాటిస్తూ, నిజాయితీగా పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలే రేపటి నాయకులుగా ఎదగాలని ఆకాంక్షించారు.గ్రామ స్థాయి నుంచి మండల, నియోజకవర్గ స్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేయాలని, ప్రతి కార్యకర్త తన బాధ్యతను గుర్తించి పనిచేయాలని ఈ సమావేశంలో తీర్మానం చేశారు. 2029 ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి పార్టీని ఘన విజయం వైపు నడిపించడమే లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని నిర్ణయించారు.

ఈ సమావేశంలో పలువురు సీనియర్ నాయకులు, యువ నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

## రాష్ట్రస్థాయి జూనియర్ షూటింగ్ బాల్ ఎంపికైన విద్యార్థి,విద్యార్థినీలు



బుక్కరాయసముద్రం, ఫిబ్రవరి 4 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం మండలం సిద్ధరాంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం నీరజ తెలిపారు.పల్నాడు జిల్లా లో జరిగే టోర్నమెంట్ కు గర్ల్స్ సుస్మిత , అంజలి, ప్రణిత , బాయ్స్ అభిలాష్, రుషిందర్ ,సాయి చరణ్ సెలెక్ట్ అవ్వడంజరిగింది.పాఠశాల పీడీ గట్టు నాగరాజు, ఉపాధ్యాయ బృందం నాగేంద్రప్రసాద్, కోటేశ్వరప్ప, బాలకృష్ణ, అది ,ఉమ, లలిత, వెంకటలక్ష్మి, మధుమాల, కమల, సువర్ణ అభినందించారు.

## వైసిపి మహా పాపం మాసిపోనిది..




ధర్మవరం, ఫిబ్రవరి 4 (అనంత ప్రభ)

అనంతపురం పాలు లేవు.. వెన్నెలేదు.. అయినా అరువై లక్షల కిలోల నెయ్యి సృష్టించారు... జంతువులకు కొవ్వుతో తయారైన రసాయనాలు ఉన్నాయని సిట్ స్పష్టం చేసినా...

బుకాయిస్తున్న వైసిపి నాయకులు... భక్తుల మనోభావాలు దెబ్బతీసిన జే బ్యాచ్ మూల్యం చెల్లించుకోక తప్పదు...శ్రీ వెంకటేశ్వర స్వామిని వేడుకుంటూ గత పాలకులు చేసిన తప్పిదాలను మన్నించమని 2024 సెప్టెంబర్, అక్టోబర్ మా–సాల్లో ప్రాయశ్చిత్త దీక్ష చేశారు.ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడుబి గారిని.. ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్‌బి గారిని విమర్శిస్తే తిప్పి కొడతాం.

జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ శ్రీ టీ.సి.వరుణ్‌బినగర అధ్యక్షులు శ్రీ పొదిలి బాబురావుబి గారు జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ అంకె ఈశ్వరయ్య మాట్లాడుతూ... దేవుడంటే భక్తి, భయం లేవు. ధర్మం మీద విశ్వాసం లేవు ఎందుకంటే వాళ్లు పాపాలు చేసిన వాళ్ళు కాబట్టి కల్తీ సహజమే అని కామెంట్ చేస్తున్నారు. వైసీపీ వాళ్లకి ప్రజల మీద చట్టం మీద ధర్మం మీద కనీస గౌరవం బాధ్యత లేవన్నారు.ఈ వాస్తవాలు బయటకు వస్తాయనే భయంతోనే వైసీపీ వాళ్లు భుజాలు తడుపుకుంటూ గోలగోల చేస్తున్నారు

## అసాంఘిక కార్యకలాపాలపై డ్రోన్లతో ప్రత్యేక నిఘా



పుట్టపర్తి, ఫిబ్రవరి 4 (అనంత ప్రభ)

జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలు, బహిరంగ మద్యం సేవించడం వంటి చట్ట విరుద్ధ చర్యలను అరికట్టేందుకు పోలీస్ శాఖ డ్రోన్ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ప్రత్యేక పర్యవేక్షణ కార్యక్రమాన్ని చేపట్టింది.

జిల్లావ్యాప్తంగా అటవీ ప్రాంతాలు, పరిసర ప్రాంతాలలో భద్రతను మరింత బలోపేతం చేయడంలో భాగంగా బుధవారం పలు ప్రాంతాల్లో డ్రోన్ ద్వారా గగనతల పర్యవేక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా అటవీ ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తుల సంచారం, అక్రమ కార్యకలాపాలు, ప్రజా భద్రతకు విఘాతం కలిగించే పరిస్థితులను గుర్తించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించారు.

ఎస్సైలు, పోలీసు సిబ్బందితో కలిసి డ్రోన్ ద్వారా ఆయా ప్రాంతాల భౌగోళిక పరిస్థితులు, మార్గాలు, చెరువులు, మరియు అనుమానాస్పద కదలికలను రికార్డు చేశారు. అదేవిధంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ, “డ్రోన్ పర్యవేక్షణను తరచుగా నిర్వహించడం ద్వారా మండలంలో నేర కార్యకలాపాలను సమ–ర్థవంతంగా అరికట్టవచ్చని, ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో ఏవైనా అనుమానాస్పద చలనాలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని” కోరారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి




అనంతపురం, ఫిబ్రవరి 4 (అనంత ప్రభ)

అనంతపురం ఈరోజు తెలుగుదేశం క్యాంపు కార్యాలయం నందు అర్బన్ టిడిపి కార్యాలయంలో ఇవాళ సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

మొత్తం యాభై మందికి అరువై మూడు లక్షల రూపాయల చెక్కులు అందజేత

గతంలో ఎప్పుడూ లేనివిధంగా సీఎంఆర్ఎఫ్ ద్వారా పేదలకు సాయం చేస–్తున్నాం

ఇప్పటివరకు 452 మందికి దాదాపు 5కోట్ల రూపాయల చెక్కులను అందించాం.. ఎమ్మెల్యే దగ్గుపాటి

మైనార్టీలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాం

వైసిపి హయాంలో ఎప్పుడూ ఇలాంటి సాయం అందలేదు

ముఖ్యమంత్రి చంద్రబాబు పేదల ఆరోగ్యం పట్ల ప్రత్యేకంగా చొరవ చూపుతున్నారు

ప్రపంచం మొత్తం ఏపీ వైపు చూసేలా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నడు–స్తున్నాయి

లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు ఏపీకి వస్తున్నాయి

హంద్రీనీవా కాలువను కేవలం నూరు రోజుల్లోనే వెడల్పు చేసి 40 టీఎంసీల నీరు తీసుకొచ్చాం

రానున్న రోజుల్లో మరికొంత నీరు జిల్లాకు వస్తుంది.. ఎమ్మెల్యే దగ్గుపాటి

హార్టికల్చర్ హబ్ గా అనంతపురం జిల్లాను మారుస్తున్నారు

ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా ప్రభుత్వం పని చేస్తోంది

ఇది ప్రజల పక్షాన నిలబడుతున్న ప్రభుత్వం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్